
మంత్రిగారికి శుభాభినందనలు
ఐదుసార్లు ఓటమి ఎరుగని నేతగా ముందుకు సాగుతూ
ప్రజా సమస్యలపై నిత్యం అందుబాటులో ఉండే మా ప్రియతమనేత
నేడు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న
మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తూ....
కుక్కపల్లి పద్మ ఏడుకొండలు
మాజీ జడ్.పి.టి.సి.
ముప్పవరం
బోరెడ్డి ఓబుల్ రెడ్డి
మాజీ యం.పి.టి.సి.
రేణింగవరం
జె. పంగులూరు (మం)
బాచిన శ్రీనివాసరావు - నీరజ
మాజీ సర్పంచ్,
పంగులూరు
బాచిన త్రివేణి బాబు
గ్రామ తెదేపా అధ్యక్షులు
పంగులూరు
తెలగతోటి రాధాకృష్ణమూర్తి
మండల తెదేపా
మాజీ ప్రధాన కార్యదర్శి
జాగర్లమూడి వారిపాలెం
అమర్తపూడి యేసోబు (చిన్న)
మాజీ సర్పంచ్
రేణింగవరం గ్రామం,
జె. పంగులూరు (మం)


మంత్రిగారికి శుభాభినందనలు
నిత్య విజయాన్వేషి, సేవాతత్పరులు, వరుసగా 5సార్లు
కనివినీ ఎరుగని ఘనవిజయాలు సాధించి 72 సం॥ల అద్దంకి చరిత్రలో మొట్టమొదటి
రాష్ట్ర మంత్రివర్యులుగా ఎన్నికై నేడు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న
మా యంగ్ & డైనమిక్ లీడర్ శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు
బ్రిక్స్ మదార్
షేక్ ఫైరోజ్
షేక్ రసూల్
షేక్ జుబేర్
వికుర్తి పూర్ణ
షేక్ బాజీ
షేక్ రహిమాన్
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
దామా హనుమంతరావు
టిడిపి నాయకులు, అద్దంకి
నాదెండ్ల సుబ్బారావు
కాంట్రాక్టర్, అద్దంకి

నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
22 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల





# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రతీ ఒక్కరి జీవితంలో యోగ దిన చర్య కావాలి**

**జిల్లా జైల్‌లో ఘనంగా 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు**

**యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ సుమిత్ సునీల్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: యోగాసనాల సాధనాతో ఆరోగ్యకరమైన జీవనంతో పాటు సమాజంలో ఆత్మ స్థైర్యంతో జీవించడానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం ఒంగోలు నగరంలోని జిల్లా జైలులో జైలు సూపరింటెండెంట్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యోగ మాస్టర్ శ్రీ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జైలు శాఖ అధికారులు, ఆయుష్ అధికారులు, ఖైదీలు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఖైదీ సోదరులు జాతీయ జెండాను చేతపట్టి చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జిల్లా జైలులో నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. యోగాసనాల సాధనాతో ఆరోగ్యకరమైన జీవనంతోపాటు సమాజంలో ఆత్మ స్థైర్యంతో జీవించడానికి వీలుంటుందన్నారు. లైఫ్ చేంజ్ మూమెంట్‌గా యోగాను పరిగణలోకి తీసుకొని దైనందిన జీవితంలో ప్రతి రోజూ యోగాసనాలు సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే యోగాసనాలు, సూర్య నమస్కారాలు ఆవశ్యకతను తెలియచేస్తూ వారిలో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఇటీవల 3200 మంది స్కూల్ విద్యార్థులతో ఒక గంటా 45 నిమిషాల పాటు విరామం లేకుండా పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 సార్లు సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు సాధించటం జరిగిందన్నారు. ఏదో క్షణికావేశంలో చేసిన పొరపాటు, తప్పుల వలన ఇక్కడకు రావడం జరిగిందనీ, తమ జైలు జీవితంలో యోగాసనాలు, సూర్య నమస్కారాలు వంటి కార్యక్రమాలను ప్రతి రోజూ సాధన చేయడం ద్వారా మంచి నడవడిక అలవర్చుకోవడంతో పాటు జీవితంలో మంచిగా జీవనం సాగించడానికి అవకాశం ఉంటుందన్నారు. యోగాసనాలు ప్రాధాన్యత గుర్తించి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డే ప్రకటించబడిందన్నారు. 'స్వయం సమాజం కోసం యోగా' అన్న థీమ్‌తో ఈ ఏడాది యోగా డేను నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జిల్లా జైలులో నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యోగా సాధన వలన ఖైదీ సోదర్లల్లో ఉత్సాహం కనిపిస్తున్నదని, యోగాసనాలను నిత్య అలవాటుగా అలవర్చుకొని జైలు జీవితం అనంతరం మంచి మార్గంలో పయనించి సమాజానికి ఉపయోగపడేలా జీవనం సాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జైలు సుపరింటెండెంట్ వరుణ్ రెడ్డి, జైలర్ రమేష్, డిపార్ట్మెంట్ ఎస్ఎంఓ డా. భ్రమరాంబ, జిజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య వర్మ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. భీమ్‌నాథ్, ఎంఈఓ కిషోర్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ, యోగాసనాలు, సూర్య నమస్కారాలు ప్రాధాన్యత, ఆవశ్యకతను తెలియచేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీ పతంజలి శ్రీనివాస్‌ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శాలువ కప్పి మెమెంటోతో సత్కరించారు.

# విషాదకర సంఘటనపై విచారం వ్యక్తం చేసిన నరేంద్ర వర్మరాజు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఈపూరుపాలెంలో సుచ రిత అనే యువతి దారుణ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి హెూం మంత్రి వంగలపూడి అనిత ద్వారా రూ.10లక్షలు సాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. 48గంటల్లో ఈ ఘటనకు కారకులైన వారిని పట్టుకునేందుకు పోలీస్‌శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటువంటి అమానుష సంఘటన జరగటం విచారకరమన్నారు. జిల్లాలోని రామాపురం బీచ్‌లో ముగ్గురు యువకులు మృత్యువాత పడటం మరో దురదృష్టకరమైన సంఘటనగా నరేంద్రవర్మ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు నరేంద్ర వర్మ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ముఖ్యమంత్రికి,దేవాదాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు

## బృందావనం గోపీచంద్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సంతకం అర్చకుల శ్రేయస్సును చిన్న దేవాలయాల మనుగడ కోసం ఉన్నటువంటి ధూప దీప నైవేద్య పథకం మొత్తాన్ని 5000/- నుండి 10000/- రు కు పెంచుతూ తొలి సంతకం చేయడం ఎంతో సంతోషకరమైన విషయం. మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం తొలి సంతకం డి డి ఎం ఎస్ పథకం పై చేయటం ద్వారా ఎన్నో చిన్న దేవాలయాల లో పని చేసే అర్చకుల కు ఆర్థిక భరోసా కల్పించినట్లు ఔతుంది అని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బృందావన గోపి చంద్.

# స్కీం వర్కర్లపై రాజకీయ వేదింపులు ఆపాలి

బాప్పట్ల మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అనంతరం బాపట్ల జిల్లాలో వివిధ స్కీముల్లో పనిచేస్తున్న వర్కర్లపై రాజకీయ వేధింపులు ప్రారంభమయ్యాయని సి ఐ టి యు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ ఒక ప్రకటనలో తెలిపారు .రాష్ట్రంలో మా ప్రభుత్వం ఏర్పడింది మీరు వెంటనే తప్పుకోండి మాకు సంబంధించిన మనుషులను పెట్టుకుంటాం అనే పేరుతో జిల్లాలోని అద్దంకి,కోర్సపాడు పర్చూరు, చుండూరు, కొల్లూరు బట్టిప్రోలు తదితర మండలాల్లో ఆశ ,అంగనవాడి, మిడ్ డే మీల్స్, యాన్ మీటర్స్, తదితర రంగాల్లో వర్కర్లపై వేధింపులు ప్రారంభమయ్యా యని, ఇది సరైన పద్ధతి కాదని, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్కీం వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలు కొనసాగిస్తున్నారని, రాజకీయాల పేరుతో స్కీం వర్కర్లని వేధించటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రభు త్వం వెంటనే జోక్యం చేసుకొని కింది స్థాయిలో జరుగు తున్న ఈవేధింపులు అరికట్టడం కోసం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్కీంవర్కర్లు అనేక సంవత్సరాలుగా రెగ్యులర్ చేయాలని ,కనీస వేత నాలు అమలు చేయాలని పోరాటాలు నిర్వహించారని అన్నారు. ప్రభుత్వంజోక్యం చేసుకొని రాజకీయ వేదింపులు ఆపాలని స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# యువతిపై అత్యాచారం, హత్య చాలా దురదృష్టకరం

## : హోంమంత్రి అనిత :



బాపట్ల మేజర్‌న్యూస్: ఈపురు పాలెంలో యువతిపై అత్యా చారం, హత్య ఘటన జరగడం చాలా దురదృష్టకరమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామంలో రాష్ట్ర హెూం మంత్రి అనిత శుక్రవారం పర్యటించారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, చీరాల శాసనసభ్యులు కొండయ్య, మంత్రి కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తదుపరి హత్యకు గురైన యువతి మృతదేహాన్ని పరిశీలించి, బాధిత కుటుంబీకులను ఓదా ర్చారు. దుర్ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్లకు చేరుకుని కలెక్టరేట్‌ను ఆమె పరిశీలించారు.ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియాను చెక్క రూపంలో శాసనసభ్యులకు మంత్రి అందజేశారు. తక్షణమే బాధితులకు అందివ్వాలని ఆమె కోరారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అనిత చెప్పారు. దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని ఆదేశించినట్లు ఆమె చెప్పారు. మహిళపై ఎలాంటి దాడి జరగడం చాలా బాధాకరమన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించామని, యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను 48 గంటల్లో పట్టుకుంటామని మంత్రి చెప్పారు. 5ప్రత్యేక టీములను నియమించామన్నారు. నిందితులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడంతోనే ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడ్డారని అంశంపై విచారణ చేస్తున్నామన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికడతామని స్పష్టం చేశారు. తక్షణమే నార్కోటిక్ సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. సంఘటన పూర్వపరాలపై జిల్లా కలెక్టర్, ఐజి, ఎస్పీలతో మాట్లాడామ న్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.చీరాల సమీపంలోని సముద్ర తీరంలో యువకుల గల్లంతు బాధాకరమని, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు ఉన్నారు.



# ఎమ్మెల్యేగా దామచర్ల జనార్ధన్ ప్రమాణ స్వీకారం

**శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు, కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు**

**నేడు దామచర్ల ఒంగోలుకు రాక, ఘన స్వాగతం పలికేందుకు కూటమి శ్రేణులు సన్నద్ధం**

**నగరంలో భారీగా డిజేకు స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసనసభ్యునిగా దామచర్ల జనార్ధన్ శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి అభ్యర్థిగా అఖండ మెజార్టీ సాధించి ఒంగోలు చరిత్రను తిరగరాసిన డిజేకు అన్నీ వర్గాల ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి. ప్రమాణస్వీకారం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా దామచర్లకు కుటుంబ సభ్యులతో పాటు కూటమి మంత్రులు, జిల్లా శాసన సభ్యులు, జిల్లా నేతలు శుభాకాంక్షలను తెలియజేశారు.

### నేడు ఒంగోలుకు దామచర్ల

నేడు సాయంత్రం ఒంగోలుకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రానున్నారు. ఒంగోలు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఎమ్మెల్యే హోదాలో ఒంగోలు వస్తున్న దామచర్లకు గ్రాండ్ వెల్ కమ్ పలికేందుకు తెలుగు దండే కాకుండా జనసేన, బిజేపి శ్రేణులు కూడా సన్సిద్ధం అయ్యారు. ఒంగోలు నగరంలో పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద నుండి ర్యాలీగా ప్రారంభమై అద్దంకి బస్టాండు, ట్రంక్ రోడ్డు, కలెక్టర్ కార్యాలయం మీదగా మినీ స్టేడియం వద్దకు చేరుకోనున్నారు. ఈ ర్యాలీను విజయవంతం చేసేందుకు అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని కూటమి నేతలు ఆయా పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు.





# బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం

**ఈపూరుపాలెంలో యువతిపై అత్యాచారం, ఆపై హత్య - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన హోం మంత్రి**

**రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను తక్షణమే కుటుంబాని అందజేయాలని ఆదేశాలు**

ఈపురుపాలెంలో యువతిపై అత్యాచారం, హత్య ఘటన జరగడం చాలా దురదృష్టకరమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామంలో రాష్ట్ర హెూం మంత్రి అనిత శుక్రవారం పర్యటించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, చీరాల శాసనసభ్యులు కొండయ్య, మంత్రి కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తదుపరి హత్యకు గురైన యువతి మృతదేహాన్ని పరిశీలించి, బాధిత కుటుంబీకులను ఓదార్చారు. దుర్ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్లకు చేరుకుని కలెక్టరేట్‌ను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియాను చెక్కు రూపంలో శాసనసభ్యులకు మంత్రి అందజేశారు. తక్షణమే బాధితులకు అందివ్వాలని ఆమె కోరారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అనిత చెప్పారు. దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని



ఆదేశించినట్లు ఆమె చెప్పారు. మహిళాపై ఎలాంటి దాడి జరగడం చాలా బాధాకరమన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించామని, యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను 48 గంటల్లో పట్టుకుంటామని మంత్రి చెప్పారు. 5 ప్రత్యేక టీములను నియమించామన్నారు. నిందితులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడంతోనే ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడ్డారని అంశంపై విచారణ చేస్తున్నామన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికడతామని స్పష్టం చేశారు. తక్షణమే నార్కోటిక్ సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. సంఘటన పూర్వపరాల పై కలెక్టర్, ఐజి, ఎస్పీలతో మాట్లాడామన్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. చీరాల సమీపంలోని రామాపురం బీచ్‌లో యువకుల గల్లంతు బాధాకరమని, గజఈతగాళ్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు ఉన్నారు.

### మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరా

రామాపురం బీచ్‌లో గల్లంతయిన నలుగురు యువకులపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరా తీశారు. రెండు మృతదేహాలు లభ్యమయ్యాయని, మిగతా వారి కోసం గాలింపు చేపడుతున్నట్టు తెలిపారు.



























# అనే నేను.. శాసనసభ్యునిగా!

**ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు,శాసన సభ్యులు**

**ప్రమాణం చేయించిన ప్రొటెం స్పీకర్ బుచ్చయ్యచౌదరి**

**తొలుత మంత్రులు, తరువాత ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం**

**ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు గొట్టిపాటి, డోలా, అనగాని**

**చంద్రబాబు, నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఐదేళ్ల ప్రజాపోరాటం.. అలుపెరుగని ఉద్యమ స్ఫూర్తితో నియంత పాలనపై ఉద్యమించిన పసుపు యోధులు విజయబాట పట్టారు. ఉవ్వెత్తున్న పెల్లుబికిన ప్రజాభిమానంతో అఖండ విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఏ నియోజవకర్గంలో చూసినా వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన శాసనసభ్యులు ఎంతో కాలంగా ఎదురుచూసిన శుభఘడియలు వచ్చాయి. అనే నేను శాసనసభ్యునిగా అంటూ.. తెలుగుదేశం పార్టీ అధినేత, శాసనసభా పక్షనేత నారా చంద్రబాబు, ప్రొటెం స్పీకర్ బుచ్చయ్యచౌదరి సమక్షంలో ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలో భారీ మెజార్టీతో విజయాన్ని కైవసం చేస్తున్న తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులకు శుక్రవారం అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ బుచ్చయ్యచౌదరి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి, శాసనపక్షనేత నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం శాసనసభ్యుల పేర్లు అక్షర క్రమంలో వారితో స్పీకర్ ప్రమాణం చేయించడం జరిగింది. సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వంపై పోరాటం చేసి ప్రజల మద్దతుతో భారీ మెజార్టీలు కైవసం చేసుకొని విజయం సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యే కూడా ప్రమాణ స్వీకారం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు తొలుత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కనిగిరి ఎమ్మెల్యేగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేగా బిఎన్ విజయ్‌కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యేగా ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్య శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలు, మంత్రులు అనంతరం నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.







# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలి




## జిల్లావిద్యాశాఖ అధికారిణి సుభద్ర

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిణి డి.సుభద్ర పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభించడం జరిగింది. బడి వయస్సు కలిగిన పిల్లలు బడిలో ఉండాలి. బడి బయట ఎవరూ ఉండకూడదు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా ఈరోజు మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి ఎ.చంద్రమౌళీశ్వర్ అధ్యక్షతన మార్కాపురం డివిజన్స్థాయి ప్రభుత్వ ప్రధానోపా ధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిణి డి.సుభద్ర మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రణాళికబద్ధంగా విద్యార్థులు సమగ్ర వికాసానికి, తల్లిదండ్రుల ఆకాంక్షల కనుగుణంగా ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ నిబద్ధతతో పాఠశాలలు పనిచేయాలని ప్రధానో పాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా స్కూల్ ఇన్ ఫ్రా ఇంప్రుమెంట్ పోగ్రామ్‌లో భాగంగా త్వరలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. పాఠశాల నిర్వహణలో, రికార్డుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదన్నారు. డిజిటల్ తరగతులు ఇతర ల్యాబ్స్, పాఠశాల ఆటస్థలం తదితరవి గరిష్ట స్థాయిలో వినియోగించి విద్యార్థులు జీవితంలో గుణాత్మక మార్పుకు పాఠశాలలు వేదిక కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.సి.ఈ.బి సెక్రటరీ వై.వెంకట్రావ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కే.జి.బీ.వి, మోడల్ స్కూల్, సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాల ప్రిన్సిపాల్స్, ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి: మాజీ ఎమ్మెల్యే




తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంగాభవాని ఆలయ సన్నిధిలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మహా చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారప శెట్టి పాపారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటి గంగమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి అమ్మవారి భక్తులు మహిళా భక్తులు చండీ యాగంలో పాల్గొన్నారు. ఆలయ అధికారి పీ.కార్తీక్, చైర్మన్ కె.గురుబ్రహ్మం వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రికార్డ్ అసిస్టెంట్ కే.శ్రీనివాసరావు వచ్చిన భక్తులకు సహాయ సహకారాలు అందజేశారు.

# పరిశుభ్రతపై టీచర్లకు శిక్షణ




మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాలలో డేటాల్ బానేగా స్వస్థ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ, సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మొదటి బ్యాచ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ట్రైనింగ్‌లో దోర్నాల, పెద్దారవీడు, త్రిపురాంతకం మండలాల నుండి 50 మంది సైన్స్, నోడల్ టీచర్స్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర, డిప్యుటీ విద్యా శాఖ అధికారి చంద్ర మౌళీశ్వర్, పెద్దారవీడు మండలం విద్యా శాఖ అధికారులు హెడమాస్టర్ చంద్ర శేఖర్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు డేటాల్ హ్యాండ్ వాష్ పరిశుభ్రత సంప్రదాయం ను ఏవిధంగా సుస్థిరంగా తీసుకెళ్లాలని శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది. టీచర్ కర్కులం మానవల్‌లోని అంశాలను తెలియ చేయటం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ పాఠాశాలలో నిర్వహించాల్సిన ఆక్టివిటీస్ గురించి రిసోర్స్ పర్సన్ శిక్షణ ఇచ్చారు. హైజిన్ కార్నర్, బడ్డీ కిట్‌లపై అవగాహనా, డెమో ద్వారా క్రీములు, వైరస్ ఏవిధంగా ఒకరునుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందనేది చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ టీచర్స్‌కి శాలువా, మెమోంట్‌తో అభినందిచడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ప్రాజెక్ట్ స్టేట్ మేనేజర్ కుమారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మి తోడేటి, రిసోర్స్ పర్సన్, పావని పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




మార్కాపురం, మేజర్‌న్యూస్: జై వాసవి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని 21 జూన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంటు రవిచంద్రన్ పిలుపు మేరకు మార్కాపురం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియం నందు రామకృష్ణ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉన్నత యోగ మిత్ర మండలి వారి యోగ శిక్షణ తరగతులకు శుక్రవారం వాసవి క్లబ్ సభ్యులు ఎంతో ఉత్సాహభరితంగా ఉదయం 5.30 గంటల నుండి 7గంటలకు వరకు జరిగిన ఈ యోగా క్లాసులకు హాజరడం జరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా మార్కాపురం పట్టణ ప్రజలకు ఎంతో పరిచితమైన ఉన్నత యోగా మిత్రమండలి రామకృష్ణ గురువుకి మార్కాపురం వాసవి క్లబ్ తరఫున హృదయపూర్వకమైన చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ మార్కాపురం ప్రెసిడెంట్ గార్లపాటి రామకృష్ణారావు, ట్రెజరర్ పాదర్తి హరిబాబు, రీజనల్ సెక్రటరీ సూరె కేశవ సీనియర్ నాయకులు పాలువాది ఆనంద్, టీవీఎస్ శ్రీనివాసరావు, ధోగిపర్తి బాబు, ప్రసాద్, ఇమ్మడిశెట్టి సాంబశివరావు, కొత్త బ్రహ్మేశ్వర రావు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## 23న పూల సుబ్బయ్య 37వ వర్ధంతి సభ



మార్కాపురం, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన వెలుగొండ ప్రాజెక్టు ఉద్యమ నేత, కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరి తుదిశ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన అమరజీవి పూల సుబ్బయ్య 37వ వర్ధంతి సభ ఈనెల 23వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, పూల సుబ్బయ్య కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, పూల సుబ్బయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్‌కె ఖాసిం శుక్రవారం ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలుగుదేశం కార్యకర్త మృతి పట్ల పలువురు సంతాపం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కొట్టాలపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, బావ నల్లపు వీరారెడ్డి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా హార్ట్ స్ట్రోక్‌తో మరణించటం జరిగింది విషయం తెలియడంతో నియోజకవర్గ టీడీపీ నాయకులు శ్యామల కాశీరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ నాయకులు తుమ్మా వెంకట రత్నం, ముక్కు శ్రీనివాసులు రెడ్డి, మన్నెపల్లి రవి, సంపతి రాజ గోపాల్, ముక్కు కోటిరెడ్డి, యడ్ల కొండారెడ్డి తదితరులు వారి స్వగ్రామం వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకి స్థానిక ఎమ్మెల్యే డా.ఉగ్ర అండగా ఉంటారని తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం పట్ల జనసేన నేతలు సంబరాలు



పామూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జనసేన నేతలు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని మమ్మీ డాడీ ప్రాంతం వద్ద బాణసంచాలు కాల్చి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఎలమందల రహీముల్లా, జనసేన మండల నాయకులు షేక్ సంధాని బాషా, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కొండిశెట్టి రమణయ్య, ఏడుకొండలు, ఉప్పలపాటి హరిబాబు, బాబూరావు, సునీల్, గుత్తి మహిత్, గుత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ముడివేముల వీఆర్వో బొర్ర తిరుమలయ్య మృతి



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండలంలోని ముడివేముల గ్రామ పంచాయతీ వి.ఆర్.ఓ బొర్రా తిరుమలయ్య విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందినట్లుగా రెవిన్యూ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ముడివేముల విఆర్ఓగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి మనం పొందిన వ్యక్తి కావడం చేత బుర్రయ మృతికి సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## నేడు మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు ఒంగోలు రానున్నట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేడు సాయంత్రం 4 గంటలకు మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో నిర్వహించు సమావేశంలో పాల్గొంటారు. 7.30కి ఒంగోలులో కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి మినీ స్టేడియం వరకు తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీలు నిర్వహించు విజయోత్సవ రాలీలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో కలసి పాల్గొంటారు. 8.30కి టంగుటూరులోని మశీదు సెంటర్‌లో టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా విజయం సాధించిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామికి, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌కి జరుపు సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## బాధ్యతతో విధులను నిర్వర్తించాలి

**కలెక్టరేట్‌లో ఆరు మంది అటెండర్లకు టైపిస్ట్‌గా ప్రమోషన్**

**ఉత్తర్వులను అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగులు నైపుణ్యం పెంచుకుంటూ బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. కలెక్టరేట్లో అటెండర్లుగా విధులు నిర్వహిస్తున్న ఆరుగురు శుక్రవారం టైపిస్టుగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా వీరు కలెక్టర్ చేతుల మీదుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందుకున్నారు. ప్రమోషన్ పొందిన వారిని కలెక్టర్ అభినందించి మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఇన్చార్జ్ పరిపాలనా అధికారి మల్లిఖార్జునరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఇంట్రాక్టివ్ ప్యానల్ బోర్డులు ధ్వంసం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంట్రాక్టివ్ పానల్ బోర్డులను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఇంట్రాక్టివ్ ప్యానల్ బోర్డులను ధ్వంసం చేయడంజరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం సందర్భంగా పద్మావతి ఫెర్టిలైజర్స్ ముత్తినేని రాజేష్ సహకారంతో తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ కొండలు ఆధ్వర్యంలో కొండుబొట్ల వారిపాలెం ఎలిమెంటరీ స్కూల్లో పిల్లలకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్ జనసేన పార్టీ శ్యామ్ బాబు, వాసు, గజ్జెవెంకటేష్, తెలుగుదేశంపార్టీ నాయకులు నక్క రోశయ్య, మార్పు ఆనందరావు, పసుమర్తి చైతన్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాణ్యమైన రేషన్ సరుకులు అందించాలి

**ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించిన జేసీ గోపాలకృష్ణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రేషన్ కార్డుదారులకు సరఫరా చేసే బియ్యం, నూనె, కందిపప్పు నాణ్యమైనవిగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఒంగోలులోని ఎం.ఎల్.ఎస్. పాయింటును సందర్శించి వీటిని పరిశీలించారు. రేషన్ సరుకుల నాణ్యతతో పాటు వాటి పరిమాణం కూడా నిబంధన ప్రకారం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కందిపప్పు ప్యాకెట్లను తూకం వేసి చూశారు. రేషన్ సరుకుల నిల్వకు సంబంధించిన రికార్డుల నిర్వహణ కూడా పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. వీటికి సంబంధించిన రికార్డులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఒంగోలు ఆర్డిఓ జి.వి సుబ్బారెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, తూనికలు కొలతల శాఖ అధికారులు ఉన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలను తప్పక పాటించాలి



**ఉప రవాణా కమీషనర్ ఆర్.సుశీల**

**స్కూల్, కళాశాల బస్ డ్రైవర్లకు అవగాహన, ఉచిత వైద్య పరీక్షలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రత నిబంధనలను తప్పక పాటించాలని ఉప రవాణా కమీషనర్ ఆర్. సుశీల అన్నారు. ఒంగోలులోని కార్యాలయంలో స్కూల్, కాలేజీ, బస్సు డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఉప రవాణా కమీషనర్ ఆర్. సుశీల, మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కే. రామచంద్రరావు, యల్. సురేంద్ర ప్రసాద్, శ్రీ. రవి నాయక్ సహాయ తనిఖీ అధికారి, పరిపాలన అధికారులు, ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు. కాలేజీ, బస్సు డ్రైవర్లకు స్కూల్, కాలేజీ బస్సులు నడుపునపుడు తీసుకొనవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. బస్సు డ్రైవర్లకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఇందులో కాలేజీ, బస్సు డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు వ్రాసి ఇచ్చారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి

**- గాంధీ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: యోగా సాధన చేయడం ద్వారా ప్రతీ మనిషి ఆరోగ్యంగా ఉంటారని గాంధీ హై స్కూల్ కరస్పాండెంట్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న గాంధీ హై స్కూల్‌లో 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ మాధురి పర్యవేక్షణలో జరిగిన ఈ యోగా డే వేడుకల్లో పాల్గొన్న కరస్పాండెంట్ యోగాసనాలు వేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా పలు యోగాసనాలు చేశారు. అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యోగా మన పూర్వికులు మనకు ఇచ్చిన వారసత్వ సంపద అన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి యోగా ఎంతో దోహదం అన్నారు. ప్రతీ ఒక్కరి జీవితం యోగా దిన చర్య కావాలని పిలుపునిచ్చారు. స్కూల్ ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే యోగాపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆయుషును కలిగి ఉండాలరని, ప్రతీ ఒక్క విద్యార్థి ప్రతీ రోజు యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతనాలు వెంటనే విడుదల చేయాలి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.ఆగస్టీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చుండూరు మండలం ఆలపాడు,చినపరిమి గ్రామాల లో ఉపాధి పని ప్రదేశాలలో పర్యటించి కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసు కున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 6 వారాల నుండి వేతనాలు రాకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని, రెండు పూటలా మస్టర్ విధానం వల్ల రోజుకు కనీసం 10 కి. మీ.నడవలసి వస్తుందని ఈ పద్ధతి చాలా కష్టంగా ఉందని దీన్ని రద్దు చేయాలని కూలీలు తెలిపారన్నారు.చట్ట ప్రకారం పని చేసిన 2 వారాల లోపు ఉపాధి వేతనాలు ఇవ్వాలని,కానీ పని చేసి 6 వారాలు గడుస్తున్నా వేతనాలు విడుదల చేయకపోవడం దారుణ మన్నారు.ఉపాధి కూలీలందరు పేదవారని,ఏ రోజు కారోజు తెచ్చుకుంటే గానీ ఇల్లు గడవదని, అలాంటిది వారాల తరబడి వేతనాలు రాకపోతే వారు ఎలా బ్రతుకు తారని ప్రశ్నించారు. వ్యవసాయంలో వచ్చిన మార్పులు వల్ల యంత్రాలు వాడకం పెరిగినందున వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోతున్నాయని ఈ తరుణంలో కూలీల కు ఎంతగానో ఉపయోగపడు తున్న ఈ పనిని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేస్తుందని,అందులో భాగంగానే ఉపాధి పనికి బడ్జెట్‌లో గత సంవత్సరం కంటే ఈ సం.రూ 30 వేల కోట్లు తక్కువ కేటాయించారని ఆరోపించారు. ఉపాధి కి నిధులు పెంచాలని, గతంలో ఇచ్చి నట్లుగా మంచి నీటికి, పలుగు,పారలకు డబ్బులు ఇవ్వాలని, మెడికల్ కిట్స్ ఇవ్వాలని,మేట్ ల కు ఇచ్చే పారితోషకం,సమ్మర్ అలవెన్స్ లను పునరుద్ధరించాలని కోరారు, బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు.


శుభాకాంక్షలు
నిగర్వి, నిస్వార్థ సేవాపరులు,
అభివృద్ధి ప్రధాత
అద్దంకి నియోజకవర్గ ప్రజా నాయకుడు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
నేడు రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులుగా
బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భముగా
మా హార్థిక శుభాకాంక్షలు
గార్లపాటి శ్రీనివాసరావు
తెలుగుదేశం పార్టీ అద్దంకి పట్టణ నాయకులు
భాస్కర్ సప్లయర్స్ - అద్దంకి


మంత్రి వర్యులకు
శుభాభినందనలు
నిత్యశ్రామికుడు,
ప్రజల మనిషి అనునిత్యం
ప్రజల బాగు కోసం కష్టించే
మా ప్రియతమనేత,
అద్దంకి నియోజకవర్గ
అభివృద్ధి ప్రధాత
శ్రీ గొట్టిపాటి
రవికుమార్ గారు
నేడు రాష్ట్ర విద్యుత్ శాఖా
మాత్యులుగా బాధ్యతలు
చేపడుతున్న
శుభ సందర్భముగా
మా హార్థిక శుభాకాంక్షలు
చిన్ని హనుమా
మండల తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షులు


శుభాభినందనలు
నిగర్వి, నిస్వార్థ సేవాపరులు, అభివృద్ధి ప్రధాత
అద్దంకి నియోజకవర్గ ప్రజా నాయకుడు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
నేడు రాష్ట్ర విద్యుత్ శాఖా
మాత్యులుగా బాధ్యతలు
చేపడుతున్న శుభ సందర్భముగా
మా హార్థిక శుభాకాంక్షలు
సందిరెడ్డి రమేష్
మాజీ డైరెక్టర్,
పి.డి.సి.సి బ్యాంక్, ఒంగోలు
సందిరెడ్డి శ్రీనివాసరావు
జడ్పీటిసి మాజీ సభ్యులు, అద్దంకి
దామా హనుమంతరావు
తెదేపా నాయకులు
నాదెండ్ల సుబ్బారావు
కాంట్రాక్టర్
ఏజెండ్ల నాగరాజు
కౌన్సిలర్ 19వ వార్డు
ముప్పనేని హనుమంతరావు
తెదేపా నాయకులు
గోరంట్ల కోటేశ్వరరావు (జి.కె)
తెదేపా నాయకులు
బెజవాడ రామారావు
గోరంట్ల పేరయ్య
మిద్దెబోయిన పాపారావు
మలాది నారాయణ
పోతినేని కిషోర్
గోరంట్ల చంద్రశేఖర్
నరిశెట్టి నారాయణ
నరిశెట్టి విజయ్
నరిశెట్టి లక్ష్మణరావు
నరిశెట్టి సాంబయ్య


కోనేటి అనిల్
తెదేపా నాయకులు
నిగర్వి, నిస్వార్థ సేవాపరులు, అభివృద్ధి ప్రధాత
అద్దంకి నియోజకవర్గ ప్రజా నాయకుడు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
నేడు రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులుగా
బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భముగా
మా హార్థిక శుభాకాంక్షలు
తోకల రాజేష్, తెదేపా నాయకులు